క్లుప్తంగా

యువకుడి మృతి

గీసుకొండ : రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం అక్కంపేటకు చెందిన ఎరుకల అశోక్ (36) వరంగల్ నగరంలోని ఫ్లెక్సీ షాపులో డిజైనర్‌గా పనిచేస్తున్నాడు. మంగళవారం ఉదయం ఇంటి నుంచి బైక్‌పై షాపునకు వెళ్లిన ఆయన రాత్రి వరకు తిరిగి ఇంటికి రాలేదు. గ్రేటర్ వరంగల్ 15వ డివిజన్ మొగిలిచర్ల గ్రామ శివారులో రోడ్డు పక్కన అశోక్ బైక్ నుంచి పడి మృతి చెంది ఉన్నాడని స్థానికులు తెలిపారు. మృతుడి తండ్రి సాంబయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గీసుకొండ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ తెలిపారు.

అవయవదానానికి అంగీకారం

కమలాపూర్: మండలంలోని ఉప్పల్‌కు చెందిన విశ్రాంత ఆంగ్ల ఉపాధ్యాయుడు జెట్టి లక్ష్మయ్య నేత్ర, అవయవ, శరీర దానానికి అంగీకరించినట్లు తెలంగాణ నేత్ర, అవయవ, శరీర దాతల అసోసియేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొండ్రెడ్డి మల్లారెడ్డి, శంకర్‌రావు యాదవ్ బుధవారం తెలిపారు. సమాజ హితం కోరి గొప్ప సంకల్పంతో మరణానంతరం తన పార్థివదేహాన్ని వైద్య విద్య నిమిత్తం బంధువుల ద్వారా సమర్పిస్తానని అంగీకారపత్రం రాసి ఇచ్చినట్లు తెలిపారు.

గడవు పొడిగింపు

శాయంపేట : టెన్త్, ఇంటర్‌లో ఓపెన్ ప్రవేశాల అడ్మిషన్ పొందేందుకు ఈనెల 30వ తేదీ వరకు గడవు పొడిగించినట్లు ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల హెచ్‌ఎం శ్రీలత బుధవారం ప్రకటనలో తెలిపారు. ఈ నెల 16వ తేదీ వరకు గడవు ఉండగా అభ్యర్థులకు మరో అవకాశం కల్పించేందుకు పొడగించినట్లు తెలిపారు. ఓపెన్‌స్కూల్ వెబ్ సైట్‌ను వీక్షించి అడ్మిషన్ పొందాలని సూచించారు. అలాగే విధంగా మండల కేంద్రానికి చెందిన డిగ్రీ, పీజీ ఉత్తీర్ణులైన వారి నుంచి 8, 9వ తరగతి సోషల్, మ్యాథ్స్ సబ్జెక్టులు బోధించేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు.

నియామకం


అశోక్

హన్మకొండ: కాంగ్రెస్ పార్టీ వరంగల్ పార్లమెంట్ ఎస్సీ విభాగం ఇన్‌చార్జ్‌గా ఆత్మకూరు మండలం నీరుకుళ్లకు చెందిన అర్శం అశోక్ నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం టీపీసీసీ ఎస్సీ విభాగం చైర్మన్ నగరిగారి ప్రీతం ఉత్తర్వులు జారీ చేశారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా నాయకులకు ఈ సందర్భంగా అశోక్ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

కాంగ్రెస్‌కు ఓటేస్తే.. మళ్లీ రోడ్డున పడతాం


రఘునాథపల్లి: యాపలగడ్డ తండాలో మాట్లాడుతున్న కడియం శ్రీహరి


ధర్మసాగర్: మాట్లాడుతున్న కడియం

- ట్రాన్స్‌ఫార్మర్లు, మోటార్లు కాలుతాయి
- బీఆర్‌ఎస్ స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి

రఘునాథపల్లి: కాంగ్రెస్‌కు ఓటేస్తే పదేళ్ల క్రితం నాటి కష్టాలు మళ్లీ వస్తాయని, ట్రాన్స్‌ఫార్మర్లు పేలి, బోర్ల మోటర్లు కాలి రైతులు రోడ్డున పడే పరిస్థితి వస్తుందని ఎమ్మెల్సీ, బీఆర్‌ఎస్ స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి అన్నారు. బుధవారం మండలంలోని కుసుంబాయితండా, మంగళిబండతండా, యాపలగడ్డతండా, పొట్టిగుబ్బటి తండా ఆంధ్రతండా, గిద్దబండతండా, కుర్చపల్లి, అయ్యవారిగూడెం, కోమళ్లలో బీఆర్‌ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమావేశాలకు వచ్చిన శ్రీహరికి మహిళలు మంగళహారతులతో ఘనస్వాగతం పలికారు. ఆయా గ్రామాల్లో కడియం మాట్లాడుతూ ఆరు నెలల్లో బొమ్మకూరు రిజర్వాయర్ నుంచి మంగళిబండ తండా, పొట్టిగుబ్బటితండా, ఆంధ్రతండా పొలాలకు గోదావరి జలాలు అందిస్తామన్నారు. 35 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎలాంటి అవినీతికి పాల్పడలేదని.. ఆరునూరైనా మాట తప్పను, చెప్పిన మాటకు కట్టుబడి ఉంటానని, ఒక్కసారి అవకాశమిస్తే ఐదేళ్లపాటు సేవకుడిలా పని చేస్తానన్నారు. అన్నమో రామచంద్రా అనే పరిస్థితి నుంచి దేశానికి అన్నం పెట్టే స్థాయికి తెలంగాణను అభివృద్ధి చేసిన ఘనత బీఆర్‌ఎస్‌దే అన్నారు. బీఆర్‌ఎస్ మూడో సారి అధికారంలోకి రావడం, కేసీఆర్ మళ్లీ సీఎం కావడం ఖాయమన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా 24 గంటల విద్యుత్, రైతుబంధు, రైతు బీమా, కల్యాణలక్ష్మి వంటి పథకాలు, అభివృద్ధిలో దేశానికి దిక్సూచిగా నిలుస్తోందన్నారు. ప్రతిపక్షాల మాటలు నమ్మి ఎవరూ మోసపోవద్దని, కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఆయన కోరారు. సమావేశాల్లో జిల్లా రైతుబంధు సమితి సభ్యుడు మారుజోడు రాంబాబు, జెడ్పీటీసీ బొల్లం అజయ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వారాల రమేష్, డాక్టర్ కృష్ణ, మల్కపురం లక్ష్మయ్య, నామాల బుచ్చయ్య, సర్పంచ్‌లు కొంకీస్ పద్మప్రకాశ్‌రెడ్డి, వెంకట్‌నాయక్, మినుకూరి ప్రకాష్‌రెడ్డి, బస్‌సూర్య, కొమురయ్య, నాయకులు దేవేందర్‌రెడ్డి, మడ్లపల్లి సునిత, దాసరి అనిత, కుర్ర కమలాకర్, హుస్సేన్, లోనె శ్రవణ్, బండి యాదగిరి, వెంకటేష్ యాదవ్, చెంచు రమేష్, గట్టేశం, రాజేందర్‌నాయక్, రాజిరెడ్డి, వీరన్న తదితరులు పాల్గొన్నారు.


కడియంకు ఘనస్వాగతం పలుకుతున్న గ్రామస్తులు


చిల్పూరు: సంక్షేమ పథకాలను వివరిస్తున్న చిల్పూరు ఆలయ చైర్మన్ శ్రీధర్‌రావు

30 ఏళ్ల రాజకీయంలో ఒక్క కేసు లేదు

ధర్మసాగర్: 'నా 30 ఏళ్ల రాజకీయ జీవితంలో చిన్న కేసు కూడా నమోదు కాలేదు. ప్రజలకు నీతి, నిజాయితీగా సేవలందిచాను. ఎన్‌కౌంటర్ల సృష్టికర్త అని కొందరు పనికిమాలిన వాళ్లు విమర్శలు చేస్తే ప్రజలు నమ్మరు' అని స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి అన్నారు. కాజీపేట మండలంలోని మడికొండలోగల ఓ ఫంక్షన్ హాల్‌లో బుధవారం ధర్మసాగర్, వేలేరు మండలాల బీఆర్‌ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర తనను ఎన్‌కౌంటర్ల సృష్టికర్త అని ఆరోపణ చేస్తున్నారని, తాను ఏనాడు ఎవరిని ఎన్‌కౌంటర్ చేయించానో నిరూపించాలని డిమాండ్ చేశారు. రేవంత్‌రెడ్డి ఓ గజ దొంగ, సింగపురం ఇందిరకు నమ్మిన వారినే మోసం చేయడం కొత్తేమికాదన్నారు. ప్రజలను మోసం చేసేందుకు తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని, కానీ ప్రజలు నమ్మరని అన్నారు. నేటి నుంచి బీఆర్‌ఎస్ శ్రేణులు గడప గడప ప్రచారాన్ని చేపట్టి ప్రతి ఓటరును కలిసి బీఆర్‌ఎస్ అందించిన సంక్షేమ పథకాలను వివరించాలని కోరారు. 18, 19వ తేదీల్లో మహిళలు ఇంటింటికి వెళ్లి బొట్టు పెట్టి 20న జరిగే కేసీఆర్ సభకు ఆహ్వానించాలని కోరారు. డీసీసీబీ డైరెక్టర్ గుస్‌రెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, ఎంపీపీలు కేసీరెడ్డి సమ్మిరెడ్డి, నిమ్మ కవిత, జెడ్పీటీసీలు చాడ సరిత, పిట్టల శ్రీలత, మండల అధ్యక్షుడు మునిగెల రాజు, కార్పొరేటర్ ఆవాల రాధికారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శివునిపల్లిలో ఇంటింటా ప్రచారం

స్టేషన్‌ఘన్‌పూర్: ఘన్‌పూర్‌కు జంటపట్టణమైన శివునిపల్లిలో బీఆర్‌ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి గెలుపునకు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటా తిరుగుతూ విస్తృత ప్రచారం చేపట్టారు. ప్రచారంలో ఎంపీటీసీలు బూర్ల లతాశంకర్, గుర్రం రాజు, పీఏసీఎస్ డైరెక్టర్ తోట సత్యం, అభ్యుదయయువజన సంఘం అధ్యక్షుడు పోశాల కృష్ణ పాల్గొన్నారు.

నెల్లుట్లలో..

లింగాలఘణపురం: మండలంలోని నెల్లుట్లలో బీఆర్‌ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరిని గెలిపించాలని కోరుతూ ఎంపీపీ చిట్ల జయశ్రీఉపేందర్‌రెడ్డి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అదేవిధంగా సర్పంచ్ స్వరూపరాణిభూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో కూడా గడపగడపకు ప్రచారం నిర్వహించారు. అదే విధంగా గుమ్మడవెల్లిలో సర్పంచ్ శ్రీపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేశారు.

అశ్వరావుపల్లిలో..

రఘునాథపల్లి: మండలంలోని అశ్వరావుపల్లిలో బీఆర్‌ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి గెలుపు కోసం ఆ పార్టీ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ నామాల బుచ్చయ్య, సర్పంచ్ తూముకుంట్ల సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ ఎన్నికలో కడియం భారీ మెజార్టీతో గెలవడం ఖాయమన్నారు. బీఆర్‌ఎస్ నాయకులు కుర్ర కమలాకర్‌గౌడ్, నీల ఆగయ్య, కుర్ర రాజు తదితరులు పాల్గొన్నారు.

భారీ మెజార్టీతో కడియంను గెలిపించాలి

చిల్పూరు: బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను గడపగడపకు వివరిస్తూ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరిని భారీ మెజార్టీతో గెలిపించాలని చిల్పూరు ఆలయ చైర్మన్, క్లస్టర్-4 ఇన్‌చార్జ్ పొట్లపల్లి శ్రీధర్‌రావు కోరారు. మండలంలోని పలు గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు లింగారెడ్డి, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించండి

- పోలీస్ ఎన్నికల పరిశీలకుడు సతీశ్‌గణేశ్

కమలాపూర్: ఎన్నికల్ని ప్రశాంతంగా నిర్వహించాలని పోలీస్ శాఖ ఎన్నికల పరిశీలకుడు ఎ.సతీశ్ గణేశ్ సూచించారు. కమలాపూర్ పోలీస్‌స్టేషన్‌ను బుధవారం ఆయన సందర్శించారు. ఈసందర్భంగా పోలీస్ సిబ్బందితో సమావేశమయ్యారు. స్థానిక రాజకీయ పరిస్థితులను తెలుసుకున్నారు. ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. రౌడీషీటర్ల కదలికలపై దృష్టి సారించాలని, ఎన్నికల నిర్వహణకు విఘాతం కలిగించే ఏ ఒక్కరినీ వదిలి పెట్టొద్దన్నారు. ఎన్నికలు పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ ఎం.ఎ.బారీ, కాజీపేట ఏసీపీ డేవిడ్‌రాజ్, స్థానిక ఇన్‌స్పెక్టర్ బొలుమల్ల సంజీవ్, ఎస్సైలు కరుణాకర్, సీమా పర్వీన్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.


పోలీసు అధికారులతో మాట్లాడుతున్న సతీశ్‌గణేశ్

పరకాల బరిలో 28 మంది

పరకాల: రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో పరకాల నియోజకవర్గం నుంచి బరిలో ఉండేందుకు నామినేషన్లు వేసిన 36 మందిలో 8 మంది ఉపసంహరించుకున్నారు. దీంతో 28 మంది అభ్యర్థులు బరిలో నిలువనున్నట్లు పరకాల రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్ తెలిపారు. ఉప సంహరించుకున్నవారిలో చల్లా జ్యోతి(బీఆర్‌ఎస్)తో పాటు స్వతంత్ర అభ్యర్థులు బండి శంకర్, ఉప్పుల శ్రీనివాస్, కిరణ్‌కుమార్‌గౌడ్ సోల్తి, బానోతు అనిల్‌కుమార్, పి.భాగ్యశ్రీ, పి.దావీదు రాజు, అశోక్ పవన్ ఉన్నారు.

అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు

నామినేషన్ల ఉపసంహరణ అనంతరం ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్ అభ్యర్థులతో సమావేశమయ్యారు. వారికి కేటాయించే గుర్తులపై చర్చించారు. గురువారం రాత్రి గుర్తుల కేటాయింపు తర్వాత ప్రచారాన్ని ముమ్మరం చేసేందుకు ప్రధాన పార్టీల అభ్యర్థులతో పాటు స్వతంత్ర అభ్యర్థులు సిద్ధంగా ఉన్నారు.


నామినేషన్ ఉప సంహరించుకుంటున్న శంకర్, గుర్తుల కోసం అభ్యర్థులతో చర్చిస్తున్న అధికారులు

సంక్షిప్త సమాచారం

మద్యం పట్టివేత

కమలాపూర్: మండలంలోని శనిగరంలో అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న బెల్ట్‌షాపుపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు బుధవారం దాడి చేసి రూ.5 వేల విలువ గల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలో బెల్టుషాపు ఏర్పాటు చేసి అనుమతులు లేకుండా మద్యం విక్రయిస్తున్నారన్న సమాచారం మేరకు దూలం రవికి చెందిన కిరాణా దుకాణంపై దాడులు నిర్వహించామన్నారు. ఈ దాడుల్లో రూ.5 వేల విలువ గల మద్యాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి పోలీసులకు అప్పగించినట్లు తెలిపారు. టాస్క్‌ఫోర్స్ సీఐ అల్లం రాంబాబు పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

దామెర: జాతీయ స్థాయి యోగా పోటీలకు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 7వ తరగతి విద్యార్థి మోకిడె హరికృష్ణ ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు రాజేష్‌కుమార్ బుధవారం తెలిపారు. ఈ నెల 23 నుంచి 27 వరకు త్రిపుర రాష్ట్రంలో జరిగే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని హరికృష్ణను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పీఈటీ కమలాకర్, విద్యార్థి తండ్రి సతీష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థిని గ్రామస్తులు కూడా అభినందించారు.

జిల్లాస్థాయి వక్తృత్వ పోటీలకు విద్యార్థుల ఎంపిక

ఐనవోలు: ఈనెల 18న జాతీయ ప్రకృతి వైద్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం మండల స్థాయి వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో 8,9 తరగతుల విద్యార్థులకు మానవ జీవన విధానంలో ప్రకృతి పాత్ర అనే అంశంపై బుధవారం వక్తృత్వ పోటీలు నిర్వహించగా కేజీబీవీ విద్యార్థిని బి శ్రీదేవి, నందనం జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థి పి మనోజ్ ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచినట్లు హెచ్‌ఎం వెంకటేశ్వర్లు తెలిపారు. రేపు జరిగే జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. న్యాయనిర్ణేతలుగా శ్రీనివాస్‌రెడ్డి, బీమళ్ల సారయ్య వ్యవహరించగా సోషల్ ఫోరం ఉపాధ్యాయులు అశోక్ కుమార్, సరళాదేవి, రాంప్రసాద్ పాల్గొన్నారు.

17న మార్కెట్ బంద్

పరకాల: ఈనెల 9న హమాలీ కార్మికుడు జేరుపోతుల రాజయ్య అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. కాగా అతని సంతాప సూచకంగా ఈనెల17వ తేదీన పరకాల వ్యవసాయ మార్కెట్‌కు సెలవు ప్రకటిస్తున్నట్లు కార్యదర్శి వేముల వెంకటేశ్వర్లు, సూపర్‌వైజర్ వేణుగోపాల్ తెలిపారు.

ఉద్యోగ కల్పనలో బీజేపీ, బీఆర్‌ఎస్ విఫలం



ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ప్రణవ్


పార్టీలో చేరినవారితో ప్రణవ్

- హుజూరాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి వొడితెల ప్రణవ్

జమ్మికుంట/ఇల్లందకుంట/కమలాపూర్: రాష్ట్రంలో యువతకు ఉద్యోగాలు కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలైన బీజేపీ, బీఆర్‌ఎస్ విఫలమయ్యాయని హుజూరాబాద్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితెల ప్రణవ్ అన్నారు. బుధవారం జమ్మికుంట, ఇల్లందకుంట మండలాల పరిధిలోని గండ్రపల్లి, నాగంపేట, శాయంపేట, బిజిగిరిషరీఫ్, పాతర్లపల్లి, సిరిసేడు, మర్రివానిపల్లి, చిన్నకోమటిపల్లి, ఇల్లందకుంట, శ్రీరాములపల్లి, తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 20 ఏళ్లు హుజూరాబాద్ ఎమ్మెల్యేగా పనిచేసిన ఈటల రాజేందర్ నియోజకవర్గానికి చేసిందేమీ లేదని అన్నారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమని, నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బిజిగిరిషరీఫ్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కమలాపూర్ మండలంలోని దేశరాజుపల్లి ఉపసర్పంచ్ మిట్టపెల్లి సుభాష్, నలుగురు వార్డు సభ్యులతో పాటు 50మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి వొడితెల ప్రణవ్ కండువా కప్పి ఆహ్వానించారు. గూనిపర్తి ఉపసర్పంచ్ ముత్యాల సదానందం, మాజీ సర్పంచులు జనార్దన్, శ్రీలతరాజయ్య, పెరిక సంఘం మండల ఉపాధ్యక్షుడు మనోహర్‌లు చేరగా ఆయన కండువాలు కప్పి ఆహ్వానించారు.

రాష్ట్రంలో రానున్నది బీజేపీ సర్కారే..


భూపాలపల్లి రూరల్: ప్రచారం చేస్తున్న చందుపట్ల కీర్తిరెడ్డి, పార్టీ నాయకులు


హనుమాన్‌నగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

- బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి

భూపాలపల్లి రూరల్ : భూపాలపల్లి నియోజకవర్గంలోని ఆయా గ్రామాలతో పాటు పట్టణంలో బీజేపీ నాయకులు ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డితో పాటు, జిల్లా నాయకులు, పట్టణ నాయకులు వేర్వేరుగా కీర్తిరెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని ఇంటింటా ప్రచారం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం కీర్తిరెడ్డి భూపాలపల్లి పట్టణంలోని హనుమాన్ కాలనీ, సీఆర్‌నగర్, పుల్లూరు రామయ్యపల్లి, కుందూరుపల్లి, గండ్రపల్లి, పిల్లోనిపల్లి, బీసీ కాలనీ, మంజూర్‌నగర్ కాలనీలతో పాటు భూపాలపల్లి మండలంలోని రాంపూర్, దీక్షకుంట, గొల్లబుద్దారం గ్రామాల్లో ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సమావేశాల్లో కీర్తిరెడ్డి మాట్లాడారు. నియోజకవర్గ ప్రజలు అధికార పార్టీపై వ్యతిరేకతతో ఉండి అవినీతిలేని ప్రభుత్వం రావాలని మార్పు కోరుతున్నట్లు కనిపిస్తుందన్నారు. ప్రజలు రాష్ట్రంలో, భూపాలపల్లి నియోజకవర్గంలో బీజేపీపై అభిమానం చూపిస్తున్నారన్నారు. భూపాలపల్లిలో, రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తుందన్నారు. 12 సంవత్సరాలుగా బీజేపీ నియోజకవర్గ ప్రజల కోసం ఎన్నో పోరాటాలు చేశామన్నారు. కమలం గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. గెలిచిన అనంతరం భూపాలపల్లిలో మైనింగ్ ఇంజనీరింగ్ కాలేజీలతో పాటు రైల్వే లైన్‌ను తీసుకొస్తానని కీర్తిరెడ్డి హామీ ఇచ్చారు. ప్రచారంలో నాయకులు సామల మధుసూదన్‌రెడ్డి, ఎరుకల గణపతి, అధ్యక్షుడు దొంగల రాజేందర్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు వెశాల సత్యవతి, తుమ్మటి రామ్‌రెడ్డి, కోరే సుధాకర్, మనోహర్ రెడ్డి, మునేందర్, మండల రఘునాథరెడ్డి, గీసా సంపత్, బోరం రాజయ్య, వెంకటరామిరెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే వారసత్వ ఉద్యోగాలు


గణపురం : బుద్ధారంలో మహిళలతో కలసి నృత్యం చేస్తున్న గండ్ర జ్యోతి


రేగొండ (కొత్తపల్లిగోరి) : మాట్లాడుతున్న గండ్ర వెంకటరమణారెడ్డి

- బీఆర్‌ఎస్ పార్టీ భూపాలపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి

భూపాలపల్లి అర్బన్ : ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాతనే సింగరేణిలో వారసత్వ ఉద్యోగాల పునరుద్ధరణ జరిగినట్లు బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఏరియాలోని కేటీకే-1వ గనిలో ప్రచారం నిర్వహించి సింగరేణి కార్మికులతో మాట్లాడారు. సింగరేణి కార్మికుల భవిష్యత్ బాగుండాలన్నా, భూపాలపల్లి పట్టణం మరింత అభివృద్ధి చెందాలన్నా, రాష్ట్రంలో సంక్షేమ ఫలాలు సక్రమంగా కొనసాగాలన్నా, తెలంగాణ రైతాంగానికి మేలు జరగాలన్నా మరో సారి బీఆర్‌ఎస్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు. 10 ఏళ్ల నుంచి ఎంతో మార్పులు చూశామని మరింత మార్పు చూడాల్సిన అవసరం కూడా ఉందన్నారు. వారసత్వ ఉద్యోగాలు ఇవ్వాలనుకున్నప్పటికి కోర్టు కేసుల కారణంగా ఆగిన మెడికల్ ఇన్‌వాలిడేషన్ పేరుతో 12 వేల మందికి ఉద్యోగాలు కల్పించడం జరిగిందన్నారు. కార్మిక కాలనీ ఇళ్ల స్థలాలకు పట్టాలు మంజూరుచేసినట్లు, సింగరేణి కార్మికుల సమస్యలపై ఎప్పటికప్పుడు యాజమాన్యం, ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బస్వారాజు సారయ్య, యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రావ్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

రేగొండ (కొత్తపల్లిగోరి) : ప్రభుత్వ పథకాలను ప్రతి గడపకు చేరవేసి భూపాలపల్లిలో బీఆర్‌ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్‌ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణ రెడ్డి అన్నారు. బుధవారం కొత్తపల్లి గోరి మండలంలోని గాంధీనగర్, కొనరావుపేట, వేంకటేశ్వర్లపల్లి, సుల్తాన్‌పూర్, నిజాంపల్లి, కొత్తపల్లి గోరి, జగ్గయ్యపేట గ్రామాల్లో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యతో కలిసి ప్రజా ఆశీర్వాద యాత్ర ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గండ్ర మాట్లాడుతూ.. అసైన్డ్ భూములకు కేసీఆర్ ప్రభుత్వం పట్టాలు ఇచ్చిందని అన్నారు. వారంటీ లేని గ్యారంటీలతో వస్తున్న పార్టీలకు ప్రజలే తగిన గుణపాఠం చెప్పాలన్నారు. నాణ్యమైన 24 గంటల కరెంట్ ఇస్తున్న కేసీఆర్ ప్రభుత్వాన్ని వద్దని కేవలం మూడు గంటలు చాలు అంటున్న కాంగ్రెస్ పార్టీ కావాలా ఆలోచించాలని కోరారు. జెడ్పీటీసీ సాయిని విజయ, మండల అధ్యక్షుడు మటిక సంతోష్, సాంబారి సాయికుమార్, శ్రీనివాస్, సర్పంచ్‌లు సూదనబోయిన రజిత, సంతోష్, శ్వేతరాజు, రజితరాజు, అంబాల చందు, సంతోష్ నాయకులు అమ్ముల రాజయ్య, నీలాంబరం,బండి కిరణ్, తిరుపతి, రావన్ నాయక్, రామరావు, విష్ణు, సుమన్, శంకర్, రాజు, సుదర్శన్, సదానందం,నవీన్ తదితరులు పాల్గొన్నారు.


భూపాలపల్లి అర్బన్ : కార్మికులను ఓట్లు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి

అభివృద్ధి ప్రదాత రమణా రెడ్డిని గెలిపించాలి: జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి

గణపురం : భూపాలపల్లి అభివృద్ధి ప్రదాత బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణా రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకొని భూపాలపల్లిని మరింత అభివృద్ధి చేసుకోవాలని వరంగల్ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి పిలుపు నిచ్చారు. బుధవారం మండలంలోని బుర్రకాయలగూడెం, బుద్ధారంలో ఆమె బీఆర్‌ఎస్ అభ్యర్థి వెంకటరమణా రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు ఆయన స్వార్థం కోసం అనేక పార్టీలు మారుతూ ప్రజలను మోసం చేస్తున్నాడన్నారు. కార్యక్రమంలో నాయకులు గండ్ర గౌతమ్ రెడ్డి, మోతె కర్ణాకర్ రెడ్డి, పాలసాని లక్ష్మీనరసింహరావు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నాయకుల ప్రచారం

మొగుళ్లపల్లి : మండలంలోని ముల్కలపల్లిలో బుధవారం సర్పంచ్ చదువు అన్నారెడ్డి ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భూపాలపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన వెంకటరమణారెడ్డిని ఓటు వేసి గెలిపించాలన్నారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బల్గూరి తిరుపతిరావు, జెడ్పీటీసీ జోరుక సదయ్య, అన్నారెడ్డి, సంపెల్లి నర్సింగరావు, చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ కోడారి రమేశ్, వైస్ ఎంపీపీ రాజేశ్వర్‌రావు, రవి, నర్సింహరెడ్డి, పాల్గొన్నారు

చిట్యాలలో..

చిట్యాల : మండలంలోని శాంతినగర్‌లో జెడ్పీటీసీ గొర్రె సాగర్ ఆధ్వర్యంలో భూపాలపల్లి బీఆర్‌ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని బుధవారం గడపగడపకు వెళ్లి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధిని చూసి ఓటు వేయాలన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

శాయంపేటలో..

శాయంపేట: మండలంలోని నేరేడుపల్లిలో ఎంపీపీ మెతుకు తిరుపతి రెడ్డి బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ నాయకులు గండ్ర వెంకటరమణా రెడ్డి గెలిపించారని కోరారు. నాయకులు సమ్మిరెడ్డి, రమేష్, జనగాని మంజులసత్యం, మంద రాజయ్య, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిపక్షాలను ప్రజలు నమ్మరు

ఎల్కతుర్తి: రాష్ట్రంలో అధికారం చేపట్టాలని ప్రతిపక్షాలు చేస్తున్న అసత్య వాగ్దానాలను ప్రజలు నమ్మరని మాజీ రాజ్యసభ సభ్యుడు కెప్టెన్ లక్ష్మీకాంతారావు అన్నారు. మండలంలోని సూరారం, దామెర, దండేపల్లి గ్రామాల్లో బుధవారం ఆయన మాట్లాడారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం దేశంలో ఎక్కడ లేని విధంగా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. గతంలో కాంగ్రెస్ పాలనను చూశామని, రైతులు కరెంట్ కోసం అరిగోస పడడం మర్చిపోలేమని అన్నారు. కేసీఆర్ పాలనలో కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి సాగునీరు, తాగునీరు వస్తుందని, ప్రజలు గమనించాలన్నారు. జెడ్పీ చైర్మన్



సుధీర్‌కుమార్, మండల అధ్యక్షుడు సమ్మయ్యగౌడ్, వైస్ ఎంపీపీ నగేష్ పాల్గొన్నారు.